# వరంగల్ వాయిస్

Evening Daily

సంపుటి : 04 | సంచిక : 180
పేజీలు : 08 | వెల: రూ.5/-

మంగళవారం
ఏప్రిల్ 15, 2025

www.epaper.warangalvoice.net | www.warangalvoice.net




2లో..

## ‘ఓ’ సిటీలో లారీల పార్కింగ్

- ఇబ్బందులు పడుతున్న స్థానికులు
- రెండు ముక్కలైన అసోసియేషన్


# అనర్హులదే.. హవా రాజ్యం

## జిల్లా మత్స్య సహకార సొసైటీలో అవకతవకలు

- ప్రభుత్వ నిబంధనలకు తూట్లు
- సొసైటీ సభ్యత్వాల్లోనూ అక్రమాలు
- భూ విస్తీర్ణం లేకున్నా ఎక్కువగా ఉన్నట్లు తీర్మానాలు
- ప్రభుత్వ పథకాలకూ అనర్హుల పేర్లే సిఫారసు
- ఇష్టారాజ్యంగా మత్స్యశాఖ అధికారుల తీరు

కాసులకు కక్కుర్తి పడుతున్న అధికారులు అనర్హులకు పెద్ద పీట వేస్తూ ప్రభుత్వ పథకాలు పక్కదారి పట్టిస్తున్నారు. కంచే చేను మేస్తే అన్నట్లుగా సిబ్బందే అక్రమార్కులకు అడ్డదారులు చూపిస్తున్నారు. ప్రభుత్వ విధానాల్లో ఉన్న లొసుగులను తమకు అనుకూలంగా మార్చుకుంటూ కోట్లకు పడగలెత్తుతున్నారు. ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తూ జిల్లా మత్స్య సహకార సొసైటీలో అనర్హులను అందలం ఎక్కిస్తున్నారు. అర్హత లేని వారికి సభ్యత్వాలు కల్పిస్తూ తమ చేతి వాటాన్ని ప్రదర్శిస్తున్నారు. ఇష్టారాజ్యంగా మారిన జిల్లా మత్స్యశాఖ అధికారుల తీరుపై ముదిరాజ్ కులస్తులు మండిపడుతున్నారు. మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ముదిరాజ్ కులస్తులకు అందించి వారు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు కృషి చేయాల్సిన అధికారులు, సిబ్బంది అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. భూ విస్తీర్ణం లేకున్నా ఎక్కువగా ఉన్నట్లు తీర్మానాలు చేస్తున్న వారిని అడ్డుకోవాల్సిన అధికారులే వారికి వత్తాసు పలుకడంతో నిజమైన ముదిరాజ్ కులస్తులకు ప్రభుత్వ పథకాలు అందని ద్రాక్షల మారాయి.

- వరంగల్ వాయిస్, హనుమకొండ



వివరాలు 2లో..





2లో..

## ప్రసన్నాంజనేయ స్వామికి.. పంచామృతాభిషేకం



8లో..

## ‘భూ భారతి’పై అవగాహన కల్పించాలి

- 17నుంచి 30 వరకు షెడ్యూల్ ఖరారు
- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



8లో..

## డబుల్ బెడ్రూం ఇచ్చేవరకు దీక్ష ఆగదు

- ప్రకటించిన జర్నలిస్టులు
- రెండో రోజుకు చేరిన నిరాహార దీక్ష
- సంఘీభావం ప్రకటిస్తున్న నేతలు

# అనర్హులదే రాజ్యం

- జిల్లా మత్స్య సహకార సొసైటీలో అవకతవకలు
- ప్రభుత్వ నిబంధనలకు తూట్లు
- సొసైటీ సభ్యత్వాల్లోనూ అక్రమాలు
- భూ విస్తీర్ణం లేకున్నా ఎక్కువగా ఉన్నట్లు తీర్మానాలు
- ప్రభుత్వ పథకాలకూ అనర్హుల పేర్లే సిఫారసు
- ఇష్టారాజ్యంగా మత్స్యశాఖ అధికారుల తీరు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ముదిరాజ్ కులస్తుల అభివృద్ధే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు పక్కదారులు పడుతున్నాయి. మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలోని సభ్యులకు అందాల్సిన సంక్షేమ పథకాలు అనర్హుల పాలవుతున్నాయి. ముదిరాజ్ లు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వాలు కృషి చేస్తుంటే హనుమకొండ జిల్లా మత్స్య శాఖ కార్యాలయంలోని కొందరు అధికారులు మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. కొంతమంది సిబ్బంది చేతి వాటంతో ప్రభుత్వ ఆశయాలు నీరు గారుతున్నారన్న విమర్శలు బహిరంగంగా వినిపిస్తున్నాయి.

### సభ్యత్వాల్లో అక్రమాలు..

మత్స్య సహకార సంఘంలో నూతన సభ్యత్వం పొందాలంటే గ్రామంలో కెనాల్ నుంచి నీరు నిండే చెరువు అయితే ఎకరానికి ఒక సభ్యుడు, వర్షాధార చెరువు అయితే రెండు ఎకరాలకు ఒకరు చొప్పున సభ్యులుగా చేర్చుకుంటారు. అయితే సభ్యునిగా చేరే వ్యక్తికి వల వేయస్తుందా...? చేపలు పట్టే విధానం సరిగ్గానే ఉందా...? చెరువులోకి దిగడం వస్తుందా లాంటి వాటిని ప్రాక్టికల్ గా సంబంధిత మత్స్య శాఖ అధికారులు చూసి, టెస్టులో పాస్ అయిన వారిని, సొసైటీలు ప్రతిపాదించి తీర్మాణాన్ని రాష్ట్ర మత్స్యశాఖకు పంపి ఫైనల్ చేయాల్సి ఉంటుంది.

### తప్పుడు తీర్మాణాలు.

ఇదిలా ఉండగా గ్రామంలోని చెరువులు, కుంటల విస్తీర్ణం, సభ్యత్వ ప్రతిపాదన సొసైటీలదే కావడంతో నూతన సభ్యలకు సరిపడా విస్తీర్ణం లేకున్నా, సొసైటీ బుక్ లో ఎక్కువగా విస్తీర్ణం ఉన్నట్లు తప్పుడు తీర్మానాలు చేసి జిల్లా మత్స్యశాఖ అధికారులకు పంపినప్పటికి, సంబంధిత అధికారులు ఎటువంటి విచారణలు చేయకుండా మామూళ్ల మత్తులో అనర్హులకు సభ్యత్వాలు ఇస్తున్నారనే ఆరోపణలు బహిర్గతంగా వ్యక్తమవుతున్నాయి.

### అనర్హుల ఎంపిక..

కాగా నూతన సభ్యత్వానికి రూ. 51 చెల్లించాల్సి ఉండగా , కొందరు వ్యక్తులు ఇదే అదునుగా భావించి సభ్యత్వాలు ఇప్పిస్తామంటూ ఆశ చూపిస్తూ, సభ్యత్వం కోరే వ్యక్తుల నుంచి భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారు. అయితే ఈ అక్రమ వసూళ్ల పర్వం సంబంధిత అధికారులకు తెలిపినప్పటికి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలున్నాయి. అయితే దళారుల నుంచి మామూళ్లు తీసుకుంటూ ప్రభుత్వ పథకాలకు సైతం అనర్హులను ఎంపిక చేయడంపై పెద్ద ఎత్తున విమర్శలున్నాయి. మత్స్యకారులు సైతం అనర్హులకు సభ్యత్వాలు ఇవ్వకూడదని, దళారులు గ్రామాల్లో డబ్బులు వసూలు చేస్తున్నారని సంబంధిత అధికారులకు తెలిపినప్పటికి వారు మౌనంగా ఉండటం పట్ల ఆంతర్యం ఏమిటనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. మత్స్యకారుల జీవనోపాధికి చెరువులు, కుంటలలో చేప పిల్లల పెంపకతో జీవనం కొనసాగిస్తారు. కానీ వాటి పర్యవేక్షణ బాధ్యత మత్స్య శాఖ అధికారులదే కానీ సొసైటీలలో అవినీతి జరిగిన, వాటిపై మత్స్యకారుల నుంచి ఫిర్యాదులు వచ్చినప్పటికీ సంభందిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదన్న ఆరోపణలున్నాయి. కాసులకు కక్కుర్తి పడి తప్పులను సమర్థిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ఈ విషయంలో జిల్లా కలెక్టర్ స్పందించి మత్స్య శాఖలో జరిగిన అవీనీతిపై విచారణ జరిపించి సంభందిత అధికారులపై చర్యలు తీసుకోవాలని మత్స్యకారులు కోరుతున్నారు.



## మే 14న మిస్ వరల్డ్ టీం రాక

### రామప్పలో ఏర్పాట్లు, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

**వరంగల్ వాయిస్, ములుగు :** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ రామప్పను విజిట్ చేయడానికి మిస్ వరల్డ్ టీం మే 14న రాబోతుందని, అందుకు తగినట్లుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్. అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్., ఎస్పీ శబరిష్, అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావులతో కలిసి రామప్పలో ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే 14 న ప్రపంచ సుందరి పోటీల్లో పాల్గొననున్న పలు దేశాలకు చెందిన మహిళలు జిల్లాలోని పర్యాటక ప్రాంతమైన రామప్పను సందర్శించనున్న నేపథ్యంలో నేషనల్ హైవేలోని రోడ్డు పనులు, మహమ్మద్ గౌస్ పల్లి నుంచి జంగాలపల్లి వరకు, జంగాలపల్లి నుంచి రామప్ప టెంపుల్ వరకు ఆర్ అండ్ బి రోడ్డు, రామప్ప దేవాలయం నుంచి హరిత హోటల్ వరకు పంచాయతీ రాజ్ రోడ్డు, ఇంజనీరింగ్ అధికారులు ఫీల్డ్ విజిట్ చేసి రోడ్డు మరమ్మత్తు పనులను ఈనెల 30వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. సమన్వయంతో అధికారులు ఇట్టి పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ప్రొఫెసర్ పాండురంగారావు, డీఎస్పీ రవీందర్, పురావస్తు శాఖ అధికారులు, జిల్లా అధికారులు, వెంకటాపూర్ మండలాధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రసన్నాంజనేయ స్వామికి.. పంచామృతాభిషేకం

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండ పద్మాక్షి రోడ్డులోని హనుమత్ గిరి శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం ఉదయం 5 గంటలకు పంచామృత అభిషేకాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆరుట్ల రామాచార్యులచే చందన సేవ, నాగవెల్లి దళ అలంకరణ చేశారు. ఈ సందర్భంగా రామాచార్యులు మాట్లాడుతూ ప్రతి రోజు ఉదయం 7 గంటలకు హారతి, తదుపర అన్నదాన బిక్ష టోకెన్ ఉచితంగా ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఉదయం 11 గంటలకు భజన, 12.30 కు మధ్యాహ్నం బిక్ష ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ రోజు దాదాపు 300 మందికి అన్నప్రసాద వితరణ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ హనుమాన్ దీక్ష సేవ సమితి అధ్యక్షులు గందెకృష్ణ, ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల రవికుమార్, కరు దశరథ్ కుమార్, మాదాసు మొగులయ్య, గంద్రతి సుధాకర్, గంట సత్యం, సీతా సమ్మయ్య, శంకర్, హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

## ‘ఓ’ సిటీలో లారీల పార్కింగ్

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** ఎంకి పెళ్లి సుబ్బి చావుకొచ్చింది అన్నట్లుగా మారింది ‘ఓ’ సిటీ గృహ యజమానుల పరిస్థితి. గ్రేటర్ వరంగల్ పరిధిలోని ఓరుగల్లు లారీ ఓనర్స్ అసోసియేషన్ రెండు ముక్కలైన తర్వాత లారీ యజమానుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. దీంతో పలువురు తమ లారీలను పార్క్ చేసేందుకు ‘ఓ’ సిటీలోని ఖాళీ ప్రాంతాన్ని ఎంచుకున్నారు. నిత్యం అధిక సంఖ్యలో లారీలను ఇక్కడికి తరలించడం..రెండు, మూడు రోజుల వరకు ఇక్కడే పార్క్ చేయడంతో స్థానిక గృహ యజమానులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. లారీలతో పాటు వాటి యజమానులు, డ్రైవర్లు గుంపులు గుంపులుగా చేరడం, పొద్దస్తమానం అక్కడే ఉండడం కూడా ఇబ్బందిగా మారుతుందంటూ స్థానికులు ఆరోపిస్తున్నారు. అయితే గతంలో లారీ ఓనర్స్ అసోసియేషన్ ను ఏనుమాముల ప్రాంతంలో నిర్వహించే వారు. కొన్ని సంవత్సరాల క్రితం గ్రేటర్ వరంగల్ హోల్ సేల్ కమర్షియల్ కాంప్లెక్స్ కొత్త బీట్ బజార్ కు తమ కార్యాలయాన్ని తరలించారు. అసోసియేషన్ లో ఓ వర్గం ప్రతినిధులు చాలా సంవత్సరాలుగా ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారని, లారీల కిరాయి ద్వారా వచ్చిన రూ.కోటికి పైగా డబ్బుల లెక్కలు చూపించడం లేదని, గడిచిన 30 నెలల లావాదేవీల లెక్కలు చెప్పడం లేదంటూ మరో వర్గం ప్రతినిధులు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా జనావాసాల్లో లారీలను పార్కింగ్ చేయడం ద్వారా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వీటిని ఇక్కడి నుంచి తొలగించాలని ‘ఓ’ ప్రజలు కోరుతున్నారు.

## భాషాపండితులకు ఘన సన్మానం



**వరంగల్ వాయిస్, కాజీపేట :** ఈ నెలలో పదవీ విరమణ పొందుతున్న ఉపాధ్యాయులు, భాషాపండితులను పదో తరగతి మూల్యాంకనం నిర్వహిస్తున్న ఖాజీపేట ప్రాంతంలోని ఫాతిమా హైస్కూల్ లో మంగళవారం ఘనంగా సన్మానించారు. రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హనుమకొండ డీఈఓ వాసంతి మాట్లాడుతూ తొమ్మిది రోజులుగా తెలుగు, హిందీ స్పాట్ లో పాల్గొన్న ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఏలాంటి పొరపాట్లు లేకుండా స్పాట్ ను విజయవంతం చేయడంతోపాటు ఇన్ని సంవత్సరాలు సర్వీస్ అందించిన ఉపాధ్యాయులకు ధన్యవాదాలు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా పాల్గొన్న రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్లా మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా వెట్టిచాకిరి చేస్తున్న భాషా పండితులకు స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్లు ఇప్పించామని, భాషా ఉపాధ్యాయులంతా పండిత పరిషత్ కు సహాయ సహకారాలు అందించాలని అన్నారు. అనంతరం వరంగల్ ఉమ్మడి జిల్లాలో పదవీ విరమణ పొందుతున్న ఏడుగురు తెలుగు, నలుగురు హిందీ టీచర్లును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ వరంగల్ జిల్లా అధ్యక్షులు అంకేశ్వరపు కుమారస్వామి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు నరసింహస్వామి, మహబూబాద్ అధ్యక్షులు బొక్క వెంకన్న బలరాం, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లం నరసయ్య, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం సదానందం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. రాష్ట్ర కోశాధికారి నాగుల భిక్షపతి, రాష్ట్ర సహాధ్యక్షులు సొల్లేటి లక్ష్మీనారాయణ, దాసరి తిరుపతయ్య, విష్ణుమూర్తి, జిల్లా బాధ్యులు రాపాల అశోక్, భూపాలపల్లి జిల్లా సహాధ్యక్షులు కుసుమ సురేష్, హనుమకొండ జిల్లా బాధ్యులు వాణిశ్రీ, మాధవి, మంజులాల్, డిప్యూటీ క్యాంప్ ఆఫీసర్లు కె.హనుమంతరావు, ఏసీఓలు రాజేష్, సమ్మయ్య, తెలుగు హిందీ భాషా బోధకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రాజ్యాంగ పరిరక్షణలో ప్రతి పౌరుడి పాత్ర కీలకం

**వరంగల్ వాయిస్, తొర్రూరు :** దేశ రాజ్యాంగ పరిరక్షణలో ప్రతి పౌరుడి భాగస్వామ్యం అత్యంత అవసరమని నాయకులు పిలుపునిచ్చారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు రాయపర్తి మండలంలోని వివిధ గ్రామాల్లో "జై బాపు – జై భీమ్ – జై సంవిధాన్" అనే నినాదంతో సన్నాహక సమావేశాలు, పాదయాత్రలు మంగళవారం నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం రాయపర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి నేతృత్వంలో గన్నారం, తేట్టే కుంట తండా, తిరుమలయపల్లి గ్రామాల మీదుగా కొనసాగింది. పాదయాత్రకు గ్రామస్థులచే ఘన స్వాగతం లభించగా, పలు కిలోమీటర్ల దూరం నడుచుకుంటూ వెళ్లిన ఈ యాత్రలో "రాజ్యాంగాన్ని రక్షించుకుందాం–దేశాన్ని నిలుపుదాం" అనే నినాదాలు మార్మోగాయి. ఈ సందర్భంగా ఈదులకంటి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతోనే ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులు, అనుబంధ సంఘాల నాయకులు




చిర్ర మల్లయ్య (ఎస్సీ సెల్), ఎండి అఫ్రోజ్ (మైనారిటీ సెల్), మచ్చ కుమారస్వామి (బీసీ సెల్), గుగులోతు శ్రీనివాస్ (ఎస్టీ సెల్), మాచర్ల ప్రభాకర్, కుంట రమేష్, కందికట్ల రాజయ్య, జినుగు రత్నాకర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, ఎండి మహాముద్, ఉల్లంగుల నర్సయ్య, గబ్బెట బాబు, ఎండి కాజమియా, వనజ రాణి, కోటేశ్వర్, ఎండి నయీమ్, రామ నాయక్, జలగం యాకయ్య, గిరిగాని రాజు, డీజే శ్రీను, వేణు, ప్రవీణ్, తిరుమలయపల్లి గ్రామ అధ్యక్షులు నరోత్తం రెడ్డి, గన్నారం గ్రామ అధ్యక్షులు చిట్టే ఎల్లేష్, మల్యాల నరసింహమూర్తి, ఎస్కే రఫీ, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## బొల్లం రాంకుమార్ కు దళితరత్న అవార్డు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** దళితుల ఐక్యత కోసం కృషి చేస్తూ, దళిత సమస్యలపట్ల చురుకుగా పనిచేసే వివిధ సంఘాల వ్యక్తులను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ ద్వార దళితరత్న అవార్డులను కేటాయిస్తుంది. ఈ సంవత్సరం అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ ప్రకటించిన పేర్లలో సామాజిక ఉద్యమకారుడు వరంగల్ జిల్లా మాలమహానాడు అధ్యక్షుడు బొల్లం రాంకుమార్ పేరును ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా హైదరాబాద్ రవీంద్ర భారతిలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్లు చెరుకు రాంచందర్, ఇటుక రాజు, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ తదితరుల చేతుల మీదుగా దళితరత్న అవార్డును అందుకున్నారు. అనేక ఉద్యమాలలో క్రియాశీలకంగా పనిచేస్తూ ముందుకెళ్తున్న సందర్భంగా ఈ అవార్డును అందజేశారు.

## ఘనంగా డీఎంహెచ్ఓ పుట్టినరోజు వేడుకలు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు పుట్టినరోజు సందర్భంగా వరంగల్ ఆర్బీఎస్కే వైద్య బృందంకలిసి శుభాకాంక్షలు తెలిపారు. వీరిలో ఆర్బీఎస్కే మెడికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ చీఫ్ అడ్వైజర్ డాక్టర్ గుండా రవీందర్, వైద్యాధికారి డాక్టర్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ను ఆదరించండి.. బీజేపీని దించండి




**వరంగల్ వాయిస్,డోర్నకల్ :** కేంద్ర ప్రభుత్వం అనురిస్తున్న రాజ్యాంగ వ్యతిరేకంగా విధానాలను ప్రజలకు వివరించేందుకు చేపట్టిన జై భీమ్–జై బాపూ– జై సమ్మిధాన్ కార్యక్రమంలో గొల్లచర్ల, హున్యతండా, లింభ్య తండా గ్రామాల్లో జరిగింది. ప్రజలకు రాజ్యాంగ హక్కులను తెలియజేస్తూ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్ ఆదేశానుసారం కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల శ్రీనివాస్, మండలాధ్యక్షులు జగదీష్, సీనియర్ నాయకుల పగిడిపాల వెంకన్న ఆధ్వర్యంలో గొల్లచర్ల క్రాస్ రోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళుర్పించిన అనంతరం ప్రసంగించారు. గాంధీ, అంబేద్కర్ తో పాటు రాజ్యాంగం కల్పించిన హక్కలను వివరించారు. ఈ కార్యక్రమంలో కాసం శేఖర్, హనుమా, శ్రీనివాస్, దార్ల వీరన్న, కోబాల్, శంకర్, నాగేష్, ఉదేయ్, మధు, వీరబాబు, నాగభూషణం, గిరి, బంటి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ చిత్రకారుల దినోత్సవం



**వరంగల్ వాయిస్, జమ్మికుంట :** ప్రపంచ చిత్రకారుల దినోత్సవం సందర్భంగా జమ్మికుంట ఆర్టిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రభు ఆర్ట్స్ గ్యాలరీ లో కేక్ కట్ చే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీనియర్ ఆర్టిస్ట్ శిల్ప భాస్కర్ మాట్లాడుతూ ప్రపంచ చిత్రకారుల దినోత్సవం జరుపుకోవడం గర్వకారణమని అన్నారు. గత 25 సంవత్సరాలు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో పని చేయడమే కాకుండా జర్నలిస్ట్ సమస్యలపై పోరాడిన గొప్ప నాయకుడిగా పని చేస్తూ ఇటీవల వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూ జే ఐ) జమ్మికుంట ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా ఎన్నికైన అంబాల ప్రభాకర్ (ప్రభు ఆర్టిస్ట్) ను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సీనియర్ ఆర్టిస్టులు శిల్ప భాస్కర్, వీర స్వామి, బ్రహ్మం, భువనేశ్వర్, సంతోష్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట ఆర్టిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు భువనేశ్వర్ శ్రీరాం (ఆర్ట్), ప్రధాన కార్యదర్శి సంతోష్ (సంతు ఆర్ట్), సీనియర్ ఆర్టిస్ట్ వీర స్వామి (సిటీ ఆర్ట్& రేడియం), బ్రహ్మం (బ్రహ్మ ఆర్ట్ & రేడియం), సాయినాథ్ మెర్సీ (ఆర్ట్), శ్రీనివాస్ ( శ్రీను ఆర్ట్), సంపత్ ( సంపత్ ఆర్ట్), హుజురాబాద్ ఆర్టిస్ట్ ప్రవీణ్ తదితరుల పాల్గొన్నారు.

## పట్టణ సమస్యల పరిష్కారానికి నిరసన దీక్ష



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** పట్టణ కేంద్రంలో ఉన్న సమస్యల పరిష్కారానికి గల ప్రధాన డిమాండ్లను ముందుంచి, సమస్యల పరిష్కార పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఒక రోజు నిరసన దీక్ష చేపట్టారు. పట్టణంలో 100 పడకల ఆసుపత్రిని అంగడి స్థలంలో తక్షణమే నిర్మించాలన్న డిమాండ్‌తో పాటు, సబ్ ట్రెజరీ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, ఫైర్ స్టేషన్, ప్రభుత్వ డివిజన్ కార్యాలయాల ఏర్పాటు, పెద్ద చెరువులో మినీ ట్యాంక్ బండ్ పనుల పూర్తి, అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీ పనుల తక్షణ పూర్తి వంటి అంశాలను వారు ప్రస్తావించారు. ఈ నిరసన దీక్షా శిబిరానికి రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మంగళపెల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ టీసీ అంజయ్య, కుర్ర శ్రీనివాస్, ఎన్నమనేని శ్రీనివాస్ రావు, తమ్మెర విశ్వేశ్వర్ రావు, కొత్తపల్లి రవి, యాకూబ్, అశోక్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోమాతలకు దాన బస్తాల వితరణ



**వరంగల్ వాయిస్ గణపురం :** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు గణపురం మండల కేంద్రానికి చెందిన వడ్లకొండ సాత్విక, శ్రీకాంత్ దంపతుల కుమార్తె అనన్య జన్మదిన సందర్భంగా మంగళవారం దాన బస్తాలను అందజేశారు. అనన్య తాతయ్య దూలం కుమారస్వామి గౌడ్ కూతురు అల్లుడు సాత్విక, శ్రీకాంత్ దంపతుల పేరున ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. కోటగుళ్లు గోశాల గోమాతలకు దానా బస్తాలను అందజేసిన సాత్విక– శ్రీకాంత్ దంపతులకు కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## బాల వికాస సంస్థ సేవలు ప్రశంసనీయం

➲ ఏఎంసీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం

**వరంగల్ వాయిస్, జమ్మికుంట:** జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో అంబాల సుమలత–శ్రీనివాస్ దంపతుల సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ గత రెండు సంవత్సరాలుగా మడిపల్లి గ్రామ ప్రజలతో పాటు, ఆ మార్గం గుండా వెళ్లే ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకు విస్తృతంగా సేవలందిస్తోందని ప్రశంసించారు. మహిళలు చలివేంద్రం ఏర్పాటు చేయడం అనేది సమాజ సేవలో ఆదర్శప్రాయమైందని పేర్కొన్నారు. వేసవి కాలంలో మరిన్ని గ్రామాల్లో ఇలాంటి చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆమె పిలుపునిచ్చారు. అంతకుముందు బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన ఆధ్వర్యంలో, చైర్ పర్సన్ పుల్లూరి



స్వప్న సదానందం, దాత అంబాల సుమలతలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షులు నేరెళ్ల రాజమల్లు గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గేటి సదానందం, కాంగ్రెస్ పార్టీ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పల సాంబశివరెడ్డి, సీనియర్ నాయకులు అంబాల రాజు, ఉపాధ్యక్షులు మంగ అశోక్, తాళ్లపల్లి అంజి, బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ కోఆర్డినేటర్లు అగ్గి స్వాతి, మహమ్మద్ ఆసియా మరియు బాలవికాస మహిళలు తదితరులు పాల్గొన్నారు.

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net
వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
మంగళవారం, ఏప్రిల్ 15, 2025

# మైగ్రేట్ పిల్లల అభివృద్ధికి కృషి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫోరం వరంగల్, మైగ్రెంట్ పిల్లల అభివృద్ధి, ప్రమోషన్, రక్షణపై దృష్టి సారిస్తూ, డాన్ బోస్కో నవ జీవన్ స్ట్రీట్ చిల్డ్రెన్ హోమ్, శివనగర్, వరంగల్ టౌన్ ఏరియాలో సమావేశాన్ని నిర్వహించింది. డాన్ బోస్కో నవజీన్ అసిస్టెంట్ డైరెక్టర్ సంతోష్ అధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా యునైటెడ్ వరంగల్ జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మాజీ చైర్మెన్ మండల పరశురాములు పాల్గొన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి ఉద్యోగావకాశాల కోసం వరంగల్‌కు వచ్చే కార్మికుల పిల్లలు విద్య, ఆరోగ్య, పోషణ సంబంధిత సమస్యలని ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. వరంగల్ జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, మహిళ, పిల్లల సంక్షేమ విభాగం, విద్య, ఆరోగ్య, కార్మిక విభాగాల సహకారంతో ఈ పిల్లల అభివృద్ధి పట్ల ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. డాన్ బోస్కో నవ జీవన్ డైరెక్టర్ ఫాదర్ కోషి, మైగ్రెంట్ పిల్లల అభివృద్ధికి ప్రభుత్వచే తగిన చర్యలు తీసుకోవాలన్నారు. తమ ఎన్‌జీఓ కూడా ప్రభుత్వ పథకాలకు భాగస్వామ్యం చేసుకోవడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ సమావేశంలో జి.అవినాశ్ (పిల్లల డెస్క్ కోఆర్డినేటర్), ఈ.రాజు (ఫీల్డ్ కోఆర్డినేటర్), పి.శారద (చైల్డ్ కౌన్సెలింగ్ కోఆర్డినేటర్), జి. విద్య (అడ్మినిస్ట్రేటర్), ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# బీఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నగరంలోని 5వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పున్నం చందర్ ఆధ్వర్యంలో కొత్తూరు జెండా పోచమ్మ దేవాలయం దగ్గర ఘనంగా అంబేద్కర్ జయంతి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పండగ సాగర్, దాసరి సమ్మన్న, బొల్లపల్లి చంద్రశేఖర్, రమేష్ నాయక్, మహేష్, విశాల్, వెంకన్న, లక్ష్మీనారాయణ, ప్రభాకర్, రవి, మూల దాస్ శ్రీమన్నారాయణ, సంపత్, సుధాకర్, రాము, భార్గవ్ పాల్గొన్నారు.

# ప్రపంచానికే దిక్సూచి అంబేద్కర్



**వరంగల్ వాయిస్, కేయూ :** విశ్వరత్న ప్రపంచ మేధావిగా కీర్తిప్రతిష్టలు పొందుతున్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచానికే దిక్సూచి అని ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు అన్నారు. భారత రత్న, భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని కాకతీయ విశ్వవిద్యాలయం ఏబీవీపీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం-అంబేద్కర్ దార్శనికత అనే అంశంపై నిర్వహించిన సెమినార్ కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ముందుగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి జాత్యహంకారం, ద్వేషం, కుల వివక్షత, అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాటం చేసి భారత దేశం లో కుల రహిత సమాజాన్ని కాంక్షించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గ్లోబల్ ఐకాన్ అని ఆయన జీవితం నేటి తరాలకే కాక భావి తరాలకు కూడా ఆదర్శనీయమని ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏబీవీపీ నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై కాకతీయ విశ్వవిద్యాలయంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కేయూ ఏబీవీపీ అధ్యక్షుడు మేరుగు సాయి కుమార్, అంబాల కిరణ్, పూజ, డాక్టర్ ఆగపాటి రాజ్ కుమార్, గట్టు ప్రశాంత్,సంయుక్త, సాయి ప్రియ, శివ, ఎలేంద్ర, జగత్ కృష్ణ, చంద్ర శేఖర్, జ్ఞానేశ్వర్, సరయు చైతన్య, కావ్య శ్రీ, తనుజ,తదితరులు పాల్గొన్నారు.

# భూమి హక్కుల రికార్డుగా.. భూ భారతి

- పక్కాగా చట్టంపై అవగాహన సదస్సులు
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**వరంగల్ వాయిస్, జనగామ :** భూ భారతి చట్టంపై అవగాహన సదస్సులను పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులకు సూచించారు. మంగళవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తహసీల్దార్లు, ఎంపీఓలు, ఏఈఓలు, డిప్యూటీ తహసీల్దార్లు, డీపీఎంలు, ఏపీఎంలతో భూ భారతి - కొత్త ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన సదస్సుల గురించి, ఆహార భద్రత కార్డుల పరిశీలన ప్రక్రియ, ధాన్యం కొనుగోళ్లపై గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజల భూ సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా భూ భారతి -నూతన ఆర్ఓఆర్ (రికార్డ్ ఆఫ్ రైట్స్) చట్టాన్ని ప్రారంభించిందని పేర్కొన్నారు. ఈ చట్టం కింద హక్కుల రికార్డ్ ను రూపొందించడం, భూమిపై హక్కులు సంక్రమించినప్పుడు ఆ రికార్డ్ లో మార్పులు చేయడం ప్రధాన ఉద్దేశ్యమన్నారు. భూ భారతిలో.. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసేందుకు గాను ముందుగా భూముల సర్వే, మ్యాప్ తయారీ, గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ, భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ, మొదలగునవి భూ భారతిలో కీలక అంశాలని వెల్లడించారు.

ఈ చట్టంపై ప్రతి రోజు రెండు మండలాల చొప్పున ఉదయం, మధ్యాహ్నం సమయంలో ఆరు రోజుల్లో జిల్లాలో గల 12 మండలాల్లో అవగాహన సదస్సులను సజావుగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఆయా సదస్సులలో ప్రజలకు ఈ చట్టంపై నిశితంగా అవగాహన కల్పించాలన్నారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు తీసుకొచ్చిన భూ భారతిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, వకీలు, రైతు సంఘాల నాయకులు, సభ్యులను కూడా ఈ సదస్సులో భాగస్వామ్యం చేయాలని, చట్టంలో ఉన్న ప్రాధాన్యత అంశాల వివరాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా కరపత్రంపై ముద్రించాలన్నారు. ఆర్ఓఆర్ తప్పుల సవరణ సెక్షన్-4, 5, 7ల గురించి, అలాగే ఏ సమస్యకి ఎలా అప్పీల్ చేసుకోవాలనే అంశం మీద క్షుణ్ణంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఈ సదస్సులో అవగాహన కల్పించాలన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31 నాడు భూములకు సంబంధించిన పహాణిలను ఆన్ లైన్ లోనే కాకుండా హార్డ్ కాపీలను కూడా అత్యంత జాగ్రత్తగా భద్రపరచాలని, అందుకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని సూచించారు. అలాగే జిల్లాలో ఇప్పటివరకు 162 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామన్నారు. మిగిలిన కొనుగోలు కేంద్రాలను కూడా త్వరితగతిన ప్రారంభించాలని, కేంద్ర నిర్వాహకులు ప్రతి రోజు కేంద్రాలను పర్యవేక్షించాలన్నారు. ఐకేపీ, పీఏసీఎస్ ల ఆధ్వర్యంలో ఏర్పాటైన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తైన వెంటనే ఓపీఎంఎస్ లో ఎప్పటికప్పుడు వివరాలను నమోదు చేయాలని, తద్వారా సకాలంలో రైతులకు డబ్బులు అందుతాయని, అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎక్కువ రోజుల వరకు కేంద్రంలోనే పెట్టుకోకుండా తేమ శాతం రాగానే కాంటా పూర్తిచేసి, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలన్నారు. నిత్యం అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని, పౌరసరఫరాల శాఖ అధికారులు రోజుకు ఐదు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి, పరిశీలించాలని ఆదేశించారు. అదే విధంగా ఆహార భద్రత కార్డుల (రేషన్ కార్డులు) పరిశీలన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని, కుటుంబంలోని వ్యక్తుల వివరాల నమోదు, తీసివేతలను పకడ్బందీగా చేపట్టాలని, ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఈ గూగుల్ మీట్ సమీక్షలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, ఆర్డీవోలు గోపీరాం, వెంకన్న, డీఏఓ రామారావు నాయక్, డీసీఎస్ఓ సరస్వతి, డీఆర్డీఏ వసంత, డీఎం సీఎస్ హతీరాం, డీసీఓ రాజేందర్ రెడ్డి, ఏసీఎస్ఓ ఇర్ఫాన్ అహ్మద్ ఖాన్, రెవెన్యూ, వ్యవసాయ, పౌర సరఫరాల, గ్రామీణాభివృద్ధి శాఖల సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతితో రైతులకు న్యాయం



- గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్

**వరంగల్ వాయిస్, వెంకటాపూర్ :** రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతితో రైతులకు న్యాయం జరుగుతుందని గ్రంథాలయ సంస్థ ములుగు జిల్లా చైర్మన్ బానోత్ రవిచందర్ అన్నారు. భూ భారతి ప్రారంభోత్సవంలో భాగంగా వెంకటాపూర్ మండలాన్నీ పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం వెంకటాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ చిత్రపటాలకు పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రంథాలయ సంస్థ ములుగు జిల్లా చైర్మన్ బానోత్ రవిచందర్ హాజరై ముందుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ ల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ధరణి చట్టం కారణంగా పేద ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని అన్నారు. వందల ఎకరాల భూ కబ్జాలు, అక్రమ దందాలు చేసి అమాయకపు ప్రజలను పిండి పిప్పి చేసిన చరిత్ర బీఆర్ఎస్ మూట కట్టుకుందని ఆరోపించారు.పేద ప్రజలను దృష్టిలో ఉంచుకుని వారికి ఉపయోగ పడేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కొత్త చట్టాన్ని రూపొందించిందని తెలిపారు. ఇలాంటి గొప్ప నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ములుగు అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, టీపీసీసీ సభ్యులు మల్లాడి రామిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చెన్నోజు సూర్యనారాయణ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్-బండి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు-వేముల చంద్రాకర్ రెడ్డి, మిల్కూరి ఐలయ్య, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు-దొంతరవేని కుమార్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు-మారం సుమన్ రెడ్డి, ఎన్ఎస్ యూఐ జిల్లా అధ్యక్షులు-మామిడిశెట్టి కోటి, యూత్ మండల అధ్యక్షులు-కట్టెకోళ్ల వెంకటేష్ యాదవ్, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు-కాసిడి శ్రీనివాస్ రెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు-మూడు వీరేష్, మండలంలోని అన్ని గ్రామాల అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, బ్లాక్ నాయకులు, నాయకులు పాల్గొన్నారు.

# ఫోర్జరీ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

● గడ్డం నాగార్జున డిమాండ్



**వరంగల్ వాయిస్, కేసముద్రం :** ప్రజావాణిలో 24-03-2024న చేసిన ఫిర్యాదు ఆధారంగా, మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మత్స్యశాఖ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్ కాట్రపల్లి గ్రామ పంచాయతీ ఆవరణంలో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా బాధిత సభ్యులు ఇన్‌స్పెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గడ్డం నాగార్జున మాట్లాడుతూ "మా ప్రాథమిక మత్స్య పారిశ్రామిక సహకార సంఘం లిమిటెడ్, కాట్రపల్లి (రిజిస్ట్రేషన్ నం. M-333) 51 మంది సభ్యులతో 1997లో స్థాపించబడింది. మా జీవితాన్ని ఊర చెరువు మీద ఆధారపడి గడుపుతున్నాం. ఇటీవల ప్రచురించిన ఓటర్ జాబితాలో 1 నుంచి 27 వరకు సభ్యులు కాట్రపల్లి గ్రామ పంచాయతీకి చెందినవారు. అయితే 28 నుండి 57 వరకు సభ్యులు భవాని గడ్డ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని శివశంకర్ నగర్‌కు చెందినవారు. వీరికి మా సొసైటీతో ఎటువంటి సంబంధం లేదు" అన్నారు. గడ్డం నాగార్జున ఆరోపించిన ప్రకారం, బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎదురబోయిన సూరయ్య 2019 డిసెంబర్ 5న జరిగిన సంఘ ఎన్నికల అనంతరం వాటాదారు పుస్తకం, రిజిస్ట్రేషన్ కాపీ ఇవ్వకుండా, నకిలీ తీర్మానం ద్వారా 19 మంది సభ్యుల సంతకాలను ఫోర్జరీ చేసి, జిల్లా మత్స్యశాఖ అధికారుల సహకారంతో మరో గ్రామానికి చెందిన 30 మందికి సభ్యత్వం కల్పించారు. ఈ చర్యల ద్వారా సంఘ అధ్యక్ష పదవిని అక్రమంగా చేజిక్కించుకున్నారని తెలిపారు. అలాగే, 2021లో పనిచేసిన జిల్లా మత్స్యశాఖ అధికారి నిర్ణయ పుస్తకాన్ని పరిశీలించకుండానే సభ్యత్వాలు మంజూరు చేయడం ద్వారా నిర్లక్ష్యం వహించారని ఆరోపించారు. అందువల్ల, సంబంధిత అధికారిపై కఠిన చర్యలు తీసుకుని ఉద్యోగం నుంచి తొలగించాలని, అలాగే క్రమసంఖ్య 28 నుంచి 57 వరకు సభ్యులను ఓటర్ జాబితా నుంచి తొలగించి, సరికొత్త సవరణతో కూడిన ఓటర్ జాబితా రూపొందించి స్వచ్ఛమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు ఎదురబోయిన యాకయ్య, సంఘ అధ్యక్షుడు ఎదురబోయిన సురేష్, ఉపాధ్యక్షుడు గడ్డం ఉప్పలయ్య, డైరెక్టర్లు గడ్డం బాలకృష్ణ, యాటగాని శ్రీనివాస్, మొలకల సోములు, మల్లం ఐలయ్య, చేలుకలపల్లి మల్లేష్, సభ్యులు ఎదురబోయిన ప్రశాంత్, మహేష్, దబ్బటి యాకన్న, కాట సాంబయ్య, గడ్డం వెంకటయ్య, మల్లం మల్లయ్య, యాటగాని రాములు, చెలుకలపల్లి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం



◆ ఏఎంసీ చైర్మన్ రాజిరెడ్డి

**వరంగల్ వాయిస్, నడికూడ :** రైతును అన్ని విధాల ఆదుకొని రాజును చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి అన్నారు. మంగళవారం పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారం నడికూడ మండలం వెంకటేశ్వర్ల పల్లి, చౌటుపర్తి గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు. వెంకటేశ్వర్ల పల్లి గ్రామంలో చైతన్య గ్రామైక్య సంఘం, పీఏసీఎస్ కమలాపూర్, చౌటుపర్తి గ్రామంలో శ్రీ ఆంజనేయ గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. సన్నవడ్లకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో సన్నధాన్యం సాగును ప్రోత్సహించి రేషన్ కార్డు కలిగిన పేదలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పేదలకు ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో రేషన్ కార్డుతో పాటు రేషన్ కార్డు కలిగిన ప్రతి పేద కుటుంబానికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పోరిక జై సింగ్, ఏపీఎం రమాదేవి, సమన్వయ కమిటీ సభ్యులు పెద్దపోయిన రవీందర్ యాదవ్, ఈర్ల చిన్ని, పీఏసీఎస్ సెంటర్ ఇంచార్జి పెండ్యాల మహేందర్ రెడ్డి, ఆపరేటర్ పేగడ ఓం ప్రకాష్, సీసీ కుమార్ స్వామి, మహిళా సంఘం సభ్యులు హరిత, స్వరూప, నవ్య శ్రీ, లక్ష్మి, మాధవి, ప్రసన్న, హైమ, రమ్య, తిరుమల, రైతులు పాల్గొన్నారు.

# బార్ అధ్యక్షుడు వలుస సుధీర్ కు సత్కారం




**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఇటీవల వరంగల్ బార్ అసోసియేషన్ ఎన్నికలలో ఘన విజయం సాధించిన వలుస సుధీర్ ను వరంగల్ బార్ అంబేద్కర్ హాల్ లో పోపా కార్యవర్గం మంగళవారం శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా పోపా రాష్ట్ర అధ్యక్షుడు, న్యాయవాది శామంతుల శ్రీనివాస్ మాట్లాడుతూ 20సంవత్సరాల తర్వాత వరంగల్ బార్ అధ్యక్షుడిగా పద్మశాలి ఉండటం పద్మశాలి కులానికి దక్కిన గౌరవం అని అన్నారు. భవిష్యత్తులో మన సామజిక వర్గానికి వన్నె తేవాలని కోరారు. న్యాయవాదుల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. వరంగల్ పోపా అధ్యక్షుడు గుండు కామేశ్వర్ మాట్లాడుతూ యువ న్యాయవాది సుధీర్ బార్ అధ్యక్షుడిగా విజయం సాధించడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రతినిధులు గోషికొండ సుధాకర్, ధర్మపురి రాజగోవింద్, పాము శ్రీనివాస్, మాటేటి అశోక్ కుమార్, న్యాయవాదులు నల్ల మహాత్మ, అనుమాండ్ల రాజకుమార్, మెరుగు సుభాష్, చెన్నూరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎలవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటాం

మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి



**వరంగల్ వాయిస్, రాంనగర్, హనుమకొండ :** హనుమకొండ జిల్లా రాంనగర్‌లోని తన నివాసంలో మంగళవారం మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ తమ సహాయం అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. పౌరుల నుంచి వచ్చిన సమస్యలను నిశితంగా విని, సంబంధిత శాఖల అధికారులతో వెంటనే ఫోన్‌లో సంప్రదించి కొన్ని సమస్యలకు తక్షణమే పరిష్కారాలు కల్పించారు. ఇకపై ప్రజలు అధికారుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. "ప్రజలకు ఏ సమస్య వచ్చినా, ఎలాంటి సిఫారసులు లేకుండా నేరుగా సంప్రదించవచ్చు. కొండా దంపతులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారు. కార్యకర్తలు, నాయకులు ఏవైనా కష్టాల్లో ఉన్నా, వారిని కంటికి రెప్పలా కాపాడుతూ సహాయం చేస్తామని కొండా మురళీధర్ రావు ఈ సందర్భంగా భరోసా కల్పించారు.

# కేంద్ర నిధులతో సీసీ రోడ్లు



**వరంగల్ వాయిస్, ఆత్మకూరు :** బీజేపీ ఆత్మకూరు మండల శాఖ అధ్యక్షుడు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో గావ్ చలో అభియాన్ కార్యక్రమం గూడెప్పాడ్ గ్రామంలో నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులను కలవడం జరిగింది. ఇటీవల ఆత్మకూరు మండలంలో వివిధ గ్రామాలలో నూతనంగా వేసిన సీసీ రోడ్లు కేంద్ర ప్రభుత్వానికి చెందిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2024-2025 ద్వారానే మంజూరయ్యాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిధుల తోటే గ్రామాల అభివృద్ధి సాధ్యమన్నారు. అనంతరం ఫ్లెక్సీ ఏర్పాటు చేసి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా నియోజకవర్గ కో కన్వీనర్ వంగాల బుచ్చిరెడ్డి, మాజీ అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి ముద్దెర గోపాల్, బూత్ అధ్యక్షులు సునీల్ రెడ్డి, కాడబోయిన సునీల్, లకిడి నాగరాజు, కోరుకొప్పుల ప్రశాంత్, గంటా రాహుల్ రెడ్డి, జిట్టా మధు, రాచర్ల నరేష్, మేక కృష్ణారెడ్డి, బలభద్ర సాయిరాం, కందకట్ల దిలీప్, బలభద్ర భిక్షపతి, కౌటం రామ్మోహన్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** అనారోగ్యంతో మృతిచెందిన తోటి విద్యార్థి కుటుంబానికి ఆర్థిక సాయం అందించి పలువురు యువకులు ఆదర్శంగా నిలిచారు. డోర్నకల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలల్లో 2002వ సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు తమ స్నేహితుడైన దుర్గాప్రసాద్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. కటుంబ పెద్దదిక్కు మృతిచెందగా కుటుంబీకలు పేదరికంతో బాధపడుతున్నారని తెలుసుకున్న క్లాస్ మేట్స్ మృతుడి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించారు. దుర్గా ప్రసాద్ లేని లోటు తీర్చలేనిదని కుటుంబానికి మనో ధైర్యం ఇచ్చారు. స్నేహితులు కలిసి 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా సహాయం అందించిన బ్యాచ్ సభ్యులు, ఫ్రెండ్స్ కు కృతజ్ఞతలు తెలిపారు. బొబ్బల ఉపేందర్, మదార్, హైమద్, దాసరి శ్రీనివాస్, గ్యార సాగర్ ఉన్నారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులకు ఘన సన్మానం




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్, హనుమకొండ జిల్లా బార్ అసోసియేషన్లకు ఇటీవల ఎన్నికైన నూతన అధ్యక్షుడు పులి సత్యనారాయణ, వలుస సుధీర్, ప్రధాన కార్యదర్శులు కొత్త రవి, దండాపంతుల రమాకాంత్ లకు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఘనంగా సన్మానం నిర్వహించింది. ఈ సందర్భంగా వారికి శాలువాలు కప్పి, క్లబ్ ఫొటోతో కూడిన జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో నాలుగు ప్రధాన స్తంభాల్లో న్యాయవ్యవస్థ (జ్యుడీషియరీ), మీడియా ఒకదానికొకటి తోడుగా నిలిచి సమాజానికి సేవలందిస్తున్నాయని పేర్కొన్నారు. బార్ నాయకులను సన్మానించడం ద్వారా ప్రెస్ క్లబ్, బార్ ల మధ్య సంబంధాలు మరింత బలపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బొల్ల అమర్, ఉపాధ్యక్షుడు బోడిగే శ్రీను, సంయుక్త కార్యదర్శులు సంపేట సుధాకర్, డాక్టర్ పొడిశెట్టి విష్ణు వర్ధన్, సీనియర్ జర్నలిస్టులు మక్దూం, యుగంధర్, ఉస్మాన్ పాషా, రవి, కొండ్రు దయాకర్, శామంతుల శ్రీనివాస్, శ్రీధర్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# పెరుమాండ్ల రామకృష్ణకు దళితరత్న అవార్డు



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ నేతృత్వంలో డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు దళితరత్న అవార్డు ఇవ్వడం జరిగింది. తను చేసిన సేవ,లు దళిత సంఘాలలో చేస్తున్న సేవలు గుర్తించి, డాక్టర్ గా ఉచిత సేవలు, తోలు పరిశ్రమపై ఆయన చేస్తున్న పోరాటం దళితులకు మంచి చేయాలన్న ఆయన ఆశయాన్ని ఇంకా ముందుకు తీసుకెళ్లాలని ఆయన చేసే మంచి మంచి కార్యక్రమాలు ఇంకా కొనసాగాలని, దళితులకు మరెన్నో సేవలు చేస్తూ హనుమకొండ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ గా మంచి గుర్తింపు పొందారు. అంబేద్కర్ ఉత్సవంలో రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఉత్సవ కమిటీ చైర్మన్ శాలువాతో సత్కరించి దళిత రత్న అవార్డును బహుకరించారు. అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ నేను చేస్తున్న సేవా కార్యక్రమాలు గుర్తించి దళితరత్న అవార్డు ఇచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎస్సీ వర్గీకరణ చేసి జీవో విడుదల చేసి దళితుల జీవితాలలో వెలుగులో నింపుతున్న ముఖ్యమంత్రికి ధన్యవాదాలు చెప్పారు. ఇంకా భవిష్యత్తులో మంచి మంచి సేవలు చేస్తూ ముందుకు వెళ్తానని ఈ అవార్డు ఇంకా బాధ్యతను పెంచిందని రామకృష్ణ అన్నారు.

# బాలుడి పైకి దూసుకెళ్లిన లారీ

## అక్కడికక్కడే మృతి



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** లారీ గుద్దడంతో అక్కడికక్కడే ఎనిమిదేళ్ల బాలుడు మృతి చెందాడు . వివరాల్లోకి వెళ్తే చెన్నారావుపేట మండలంలోని పుల్లయ్యబోడు తండా పరిధిలోని భూక్య వెంకన్న-జ్యోతికి ఒక కూతురు, ఒక కుమారుడు ఉన్నాడు. కూతురు రాజేశ్వరి 10 సంవత్సరాలు, కుమారుడు అనిల్ పాఠశాలకు వెళ్లి ఇంటికి వచ్చాడు. కిరాణా షాపులో కొనుక్కోవడానికి రోడ్డు పక్కనే ఉన్న కిరాణ షాపకు వెళ్లాడు. ఆ బాలుడు కొనుక్కొని వెళ్తున్న సమయంలో లారీ వేగంగా వచ్చి గుద్దడంలో తల పగిలి చనిపోవడం జరిగింది. ఇది ఇలా ఉండగా డ్రైవర్ స్థానికులు చితకబాదారు. వెంటనే ఆ డ్రైవర్ కు సీరియస్ గా ఉండడంతో స్థానిక ఎస్సై రాజేష్ రెడ్డి సందర్శించిన తన సొంత వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాలుడి మృతితో తండా ప్రజలు శోక సంద్రంలో మునిపోయారు.

# రేపు దత్త క్షేత్రంలో ప్రత్యేక పూజలు



**వరంగల్ వాయిస్, ములుగు రోడ్డు :** వరంగల్ లోని ములుగు రోడ్డు శ్రీ గణపతి సచ్చిదానంద వరద దత్త క్షేత్రంలో అవధూత దత్త పీఠాధిపతి, పరమపూజ్య, జగద్గురు శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ అనుగ్రహంతో వారి కరకమల సంజాతులు దత్తపీఠ ఉత్తరాది పతి పరమపూజ్య శ్రీశ్రీ దత్త విజయానంద తీర్థ స్వామీజీ దివ్య ఆశీస్సులతో రేపు బుధవారం సంకటహర చతుర్థి పర్వదినం, చైత్ర మాసం సందర్భంగా రేపు సాయంత్రం శ్రీ సంకటహర గణపతి స్వామి వారికి వైభవంగా హోమం, పంచామృత అభిషేకము నిర్వహించబడునని ఎస్ జీఎస్ దత్త జ్ఞాన బోధ సభ వరంగల్ ట్రస్ట్ గ్జిక్యూటివ్ ట్రస్టీ వైవీ వామన్ రావు తెలిపారు. సాయంత్రం 5:30 గంటలకి శ్రీ గణపతి హోమం, 6:30 గంటలకు పంచామృత అభిషేకం నిర్వహించబడుతుందని, అనంతరం అన్న ప్రసాదం వితరణ ఉంటుదని పేర్కొన్నారు. కాబట్టి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ సంకటహర గణపతి స్వామి అనుగ్రహం పొందాలన్నారు.

# గంజాయి, హాశీష్ ఆయిల్‌తో పట్టుబడిన ముగ్గురు

## ■ అరెస్ట్ చేసిన పోలీసులు



**వరంగల్ వాయిస్, హనుమకొండ క్రైం:** గంజాయి, హాశీష్ ఆయిల్ తో పట్టుబడిన ముగ్గురు వ్యక్తులను మంగళవారం హన్మకొండ పోలీసులు అరెస్ట్ చేశారు.హనుమకొండ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి వివరాలను వెల్లడిస్తూ ఈ రోజు హన్మకొండ ఎస్. ఐ. పరుశురాములు, రెడ్డి కాలనీ ఏరియాలో పెట్రోలింగ్ చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు, ఒక్క ఆటో, బండితో ఉండి పోలీస్ వారిని చూసి పారిపోవుటకు ప్రయత్నం చేయగా పట్టుకొని విచారించగా వారు పేరు: 1) కోటగిరి సాయి వినయ్@వినయ్ తండ్రి: శ్రీనివాస్ R/o సుధానగర్, హన్మకొండ, ప్రస్తుతం రెడ్డి కాలనీ హన్మకొండ అని ఇతను 2023 సంవత్సరంలో తన స్నేహితుడు వరుణ్ తో ఆంధ్ర మారేడుమిల్లి టూర్ కి వెళ్లి గంజాయి తీసుకొని తిరిగి వస్తుండగా డొంకరాయి పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేసి రాజమండ్రి సెంట్రల్ జైలుకు పంపగా జైల్ లో లావుడియా రవీందర్ R/o ములుగు పరిచయం అయి తాను గంజాయి అమ్ముతుంటానని తన ఫోన్ నెంబర్ ఇచ్చినాడని, అలాగే గణేష్ నిమజ్జనం జరుగుతున్నపుడు గొడవ కాగా హన్మకొండ పోలీస్ స్టేషన్‌లో హత్యాయత్నం కేసు నమోదు కాగా ఖమ్మం సెంట్రల్ జైలుకు పంపగా అప్పుడు జైలులో హరి, కబీర్ సింగ్ అనే పరిచయం అయి వీరు సాయి ఫోన్ నెంబర్ తీసుకున్నారు. అందజ 3 వారాలక్రితం హరి, సాయికి ఫోన్ చేసి, తన దగ్గర గంజాయి నుండి తీసిన ఆశిష్ ఆయిల్ ఉంది దీనిని సిగారెట్స్ కు పూసి త్రాగాలి కిక్కు బాగా ఉంటుంది అని చెప్పినాడు ఇది కిలో 12,50,000/- రూపాయలు ఉంటుందని చెప్పి, హరి అన్న రామూర్తి హాశీష్ ఆయిల్ ను వరంగల్ రైల్వే స్టేషన్ లో ఇచ్చి వెళ్ళగా సాయి ఇంట్లో పెట్టినాడు, 10 రోజుల క్రితం 2) లావుడియా రవీందర్, మరియు 3) గుగులోత్ హరిసింగ్ రవీందర్ ఆటోలో ఒక్క లాగేజ్ బ్యాగును 12 కిలోల ఎండు గంజాయి తీసుకొని సాయికి ఇవ్వగా ఇంట్లో దాచి పెట్టినాడు. ఇందులో నుండి 2.కిలోల గంజాయి ని కుశాల్, హరీష్, జై సింహ,లకు అమ్మి, మిగతాది సాయి ఇంట్లో దాచి పెట్టినాడు. తర్వాత సాయి రవీందర్ కి ఫోన్ చేసి తన దగ్గర ఉన్న ఆశిష్ ఆయిల్ ఉందని చెప్పి ఎవరికీ ఐన అమ్ముదామని చెప్పగా ఈరోజు రవీందర్, గుగులోత్ హరిసింగ్ రవీందర్ ఆటో లో సాయి ఇంటికి రాగా సాయి బైక్ పైన తన దగ్గర ఉన్న గంజాయి లాగేజ్ బ్యాగ్ పెట్టుకొని, ఆశిష్ ఆయిల్ ని స్టీల్ డబ్బా రవీందర్, హరి కి ఇవ్వగా వాళ్ళు రవీందర్ ఆటో లో ఇక్కడికి వచ్చి హైదరాబాద్ కి ఎలా వెళ్ళాలా అని ఆలోచిస్తుండగా పోలీసు వారు పట్టుకున్నారు అని చెప్పగా వీరిని పోలీస్ స్టేషన్ కు తీసుక వచ్చి పిర్యాదు ఇవ్వగా ఇన్స్పెక్టర్ కేసు నమోదు చేసి, అట్టి వ్యక్తుల వద్ద ఉన్న గంజాయిని తీసుకొని ఆ ముగ్గురు వ్యక్తులను ఈ రోజు అరెస్టు చేసి రిమాండ్ పై కోర్టులో హాజరు పరుస్తున్నారని చెప్పారు. నేరస్థులు కోటగిరి సాయి వినయ్@వినయ్ తండ్రి: శ్రీనివాస్ (లేటు) వయస్సు: 25 సంవత్సరాలు, కులం: గౌడ, వృత్తి: జిమ్ ట్రైనర్,R/o సుధానగర్, హన్మకొండ, ప్రస్తుతం రెడ్డి కాలనీ హన్మకొండ. లావుడియా రవీందర్ తండ్రి: లక్ష్మణ్, వయస్సు: 40 సంవత్సరాలు, కులం: లంబడ, వృత్తి: ఆటో డ్రైవరు, R/o అన్నంపల్లి తండా H/o జగ్గన్నపేట, మండలం& జిల్లా: ములుగు. గుగులోత్ హరి సింగ్ @ హరి, తండ్రి: దస్రు, వయస్సు: 45 సంవత్సరాలు, కులం : లంబడ, వృత్తి: ఆటో డ్రైవరు, R/o అమర్ సింగ్ తండా, మండలం: తొర్రూర్, జిల్లా: మహబూబాబాద్. హరి, కబీర్ సింగ్, రాంమూర్తి , భూక్యా వినోద్, కుశాల్, హరీష్, జై సింహ పరారీలో ఉన్నారు. నేరస్థుల వద్ద నుంచి 10-కిలోల ఎండు గంజాయి విలువ రూ.5,00,000, 2-కిలోల హాశీష్ ఆయిల్ విలువ రూ.25,00,000/-, మూడు సెల్ ఫోన్లు, ఒక రాయల్ ఎన్ఫీల్డ్ మోటర్ సైకిల్, ఒక బజాజ్ ఆటో స్వాధీనం చేసుకున్నారు. షేక్ సలీమా ఐ పి ఎస్ డీసీపీ సెంట్రల్ జోన్, వరంగల్ కమిషనరేట్ , హనుమకొండ పోలీస్ స్టేషన్ సిబ్బందిని,మరియు TG-NAB వరంగల్ సిబ్బందిని అభినందించారు.

# ఘనంగా పెద్ద రథోత్సవం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రముఖ గోవిందరాజ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం మూడవ రోజు నిర్వహించిన పెద్ద రథోత్సవం వైభవంగా సాగింది. ఈ ఉత్సవంలో రథం ఎస్ బీఐ పెట్రోల్ బంక్ నుంచి దుర్గేశ్వరాలయం మీదుగా పిన్నవారి వీధి, పురవీధుల్లో విహరిస్తూ భక్తులకు దీవెనలందించింది. ఈ సందర్భంలో అనేక మంది భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి మీసాల ప్రకాష్, స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్, మాజీ కార్పొరేటర్ జారతి రమేష్, ముదిరాజ్ రథసారథి చింతాకుల సునీల్, కాంగ్రెస్ నాయకులు భాషాపాక సదానందం, ఈవో మిట్టపల్లి భాస్కర్, గోవిందరాజ స్వామి ట్రస్ట్ చైర్మన్ మారిపల్లి సంజీవరావు, ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్లు యాట సత్యనారాయణ, గూడ శారద, గుల్లపల్లి రామకృష్ణ, దౌడు నాగరాజ్ పాల్గొన్నారు. అలాగే అర్చకులు వారయోగుల లక్ష్మణస్వామి, స్థానిక పెద్దలు పర్ష శ్రీనివాస్, బండి శంకర్, మహేష్, రాజు, శంకర్, సందీప్, వంశీ, గోపీచందర్, రాజేష్, శివ, ప్రభాకర్, విజయ్, వేణు, రాజు తదితరులు కూడా ఈ ఉత్సవంలో పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో ప్రజలు, భక్తులు హర్షాతిరేకాలతో ఈ రథోత్సవాన్ని తిలకించారు.

# పేద ప్రజల అండ ఎర్రజెండా

## ◆ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి




**వరంగల్ వాయిస్, కాజీపేట :** దేశంలో పాలకవర్గాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజాస్వామిక ఉద్యమాలను తీవ్రతరం చేయవలసిన పరిస్థితి ఆసన్నమైనదని నేదునూరి జ్యోతి తెలిపారు. మంగళవారం కాజీపేట మండలం రావి నారాయణరెడ్డి కాలనీలో గుగులోతు రమేష్ అధ్యక్షతన మహాసభ జరగగా సమావేశానికి ముఖ్య అతిథిగా భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి హాజరై మాట్లాడారు. మోడీ ప్రభుత్వం విభజన రాజకీయాలు చేస్తూ దేశాన్ని విడగొట్టే చర్యల్ని తీవ్రంగా ఖండించారు. వ్యతిరేక చట్టాలు, కార్మిక వ్యతిరేక చట్టాలు, ముస్లిం మైనార్టీ వ్యతిరేక చట్టాలు తీసుకొస్తూ ముస్లింలపైన, రైతుల పైన, దళితులపైన దాడులు కొనసాగించడాన్ని ప్రజాస్వామిక వాదులు తిప్పి కొట్టాలన్నారు. అనంతరం హనుమకొండ జిల్లా సీపీఐ సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ మాట్లాడుతూ ఆర్ఎన్ఆర్ నగర్ లో పేదలు గుడిసెలు వేసుకొని 15 సంవత్సరాలుగా ఎండలో వానలో కష్టాలు ఎదుర్కొంటున్నారని, ఈ గుడిసె వాసులకు వెంటనే పట్టాలు ఇచ్చి పక్కా గృహాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మే నెల 26, 27 తేదీలలో హనుమకొండ జిల్లా మహా సీపీఐ మహాసభలు హసన్ పర్తి మండల కేంద్రంలో జరుగుతాయని, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీసీ హక్కుల రాష్ట్ర సాధన సమితి ఉప ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి, కాజీపేట మండల సిపిఐ కార్యదర్శి మునిగాల భిక్షపతి, సహాయ కార్యదర్శి మాలోతు శంకర్, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు రాసమల్ల దీన, దొమ్మటి ప్రవీణ్, రాంపూర్ శాఖ కార్యదర్శి మంద సుమన్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాస మల్ల కుమార్, ఏం కమల, భీమనమ్మ, పద్మ, ఎల్లమ్మ, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు. సమావేశానికి ముందుగా ఎర్రజెండాను ఎగురవేయడం జరిగింది. మహాసభ నూతన నాయకత్వాన్ని ఎన్నుకున్నారు. రావి నారాయణరెడ్డి కాలనీ కార్యదర్శిగా గుగులోత్ లోతు రమేష్, సహాయ కార్యదర్శిగా చిల్లువేరు రాజేశ్వరి, కార్యవర్గ సభ్యులుగా కృష్ణ మనమ్మ, భూక్య మమత, ఉర్సు వనిత, చప్పిడి రజిత, వల్లపు రేణుకలు ఎన్నికయ్యారు.







# విశ్వంభరకు స్పెషల్ అట్రాక్షన్‌గా రామరామ సాంగ్

టాలీవుడ్ స్టార్ యాక్టర్ చిరంజీవి కాంపౌండ్ నుంచి వస్తోన్న సోషియో ఫాంటసీ ప్రాజెక్ట్ విశ్వంభర బింబిసార ఫేం వశిష్ఠ మల్లిడి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. అమిగోస్ ఫేం ఆషికా రంగనాథ్, రమ్య పసుపులేటి, సురభి, ఈషా చావ్లా, ఆష్రిత వేముగంటి నండూరి ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కాగా ఇటీవలే ఈ మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ రామ రామను విడుదల చేశారని తెలిసిందే. ఈ పాటకు మ్యూజిక్ లవర్స్ నుంచి మంచి స్పందన వస్తోంది. ఈ పాట యూట్యూబ్‌లో నంబర్ 1 ప్లేస్‌లో ట్రెండింగ్ అవుతోంది. రామజోగయ్య శాస్త్రి రాసిన ఈ పాటను ఎంఎం కీరవాణి కంపోజ్ చేయగా.. శంకర్ మహదేవన్, ఐరా ఉడుపి, లిప్సికా భాష్యం పాడారు. రామ రామ సాంగ్ విశ్వంభరకు స్పెషల్ అట్రాక్షన్‌గా నిలుస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదని తాజా వార్త చెప్పకనే చెబుతోంది. ఈ మూవీని యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తుండగా.. ఇప్పటికే రిలీజ్ చేసిన విశ్వంభర –టైటిల్ లుక్, కాన్సెప్ట్ వీడియో మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. ఈ చిత్రాన్ని మే 9న విడుదల చేయనుండగా.. మేకర్స్ నుంచి స్పష్టత రావాల్సి ఉంది.

# మైత్రీమూవీ మేకర్స్ కి నోటీసులు

మైత్రీ మూవీ మేకర్స్‌కు రాజా నోటీసులు
టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ కు ప్రముఖ సంగీత దర్శకులు ఇళయరాజా నోటీసులు పంపారు. తెలుగులో అగ్రగామి సంస్థగా సినిమాలు రూపొందిస్తున్న మైత్రీ మూవీ మేకర్స్ గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమాతో తమిళ సినిమా పరిశ్రమలో అడుగుపెట్టింది. కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ హీరోగా యంగ్ డైరెక్టర్ ఆదిక్ దర్శకత్వంలో భారీ బడ్జెట్ పై ఏఇ□ఖ సినిమాను నిర్మించారు. ఏప్రిల్ 10న వరల్డ్ వైడ్ గా రిలీజ్ అయిన ఈ సినిమా బ్లాక్ బెస్టర్ హిట్ టాక్ తెచ్చుకుని రికార్డ్ స్థాయి కలెక్షన్స్ రాబడుతోంది. అయితే ఈ సినిమాలో కొన్ని సీన్స్ లో ఒకప్పటి తమిళ్ సినిమాలలోని ఇళయరాజా సంగీతం అందించిన సాంగ్స్ ను గుడ్ బ్యాడ్ అగ్లీలో వారిని రీమిక్స్ చేసి ఉపయోగించారు. ఆ సదరు సీన్స్ థియేటర్స్ లో ఫ్యాన్స్ ఆ సాంగ్స్ ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు. అందుకు సంబందించి వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. అయితే తన పాటను అనధికారికంగా వాడుకోవటం పై ఇళయరాజా ఆగ్రహం వ్యక్తం చేసారు. సినిమాలో తన పాటలు వాడడం పై నోటీ–సులు ఇచ్చారు ఇళయరాజా. నష్టపరిహారం కింద తనకు ఐదు కోట్ల రూపాయలు చెల్లించాలంటూ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ కు నోటీ–సులు పంపారు ఇళయరాజా. అదే విధంగా గుడ్ బ్యాడ్ అగ్లీలోని మూడు పాటలను వెంటనే నిలిపివేయాలని మరియు 7 రోజుల్లోగా చిత్ర బృందం బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఇళయరాజా డిమాండ్ చేసారు. మరి ఇప్పుడు మైత్రి మూవీ మేకర్స్ ఈ నోటిసులపై ఎలా స్పందిస్తారో చూడాలి.






# కథను నమ్మితే..రంగంలోకి

నటుడు విజయ్ సేతుపతి స్పష్టీకరణ
విజయ్ సేతుపతి హీరోగా దర్శకుడు పూరి జగన్నాథ్ ఓ సినిమా రూపొందించనున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమాను ప్రకటించినప్పటినుంచి రకరకాల కామెంట్స్ వినిపిస్తున్నాయి. పూరి ఫామ్‌లో లేరని ఆయన స్క్రిప్ట్‌ను ఎందుకు ఎంచుకున్నారంటూ విజయ్ సేతుపతిని ట్యాగ్ చేస్తూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. తాజాగా దీనిపై ఈ హీరో స్పందించారు. దీనికి తనదైన శైలిలో సమాధానమిచ్చారు. పూరి జగన్నాథ్‌తో నేను చేయనున్న సినిమా షూటింగ్ జూన్‌లో ప్రారంభం అవుతుంది. గతంలో వారు చేసిన సినిమాల ఫలితాల ఆధారంగా దర్శకులను జడ్జ్ చేయను. స్క్రిప్ట్ నచ్చితే సినిమా చేస్తాను. పూరి చెప్పిన కథ నాకు చాలా నచ్చింది. అందుకే అంగీకరించాను. ఇలాంటి కథ ఇప్పటివరకూ చేయలేదు. నేను ఎప్పుడూ కొత్త వాటికి ప్రాధాన్యం ఇస్తాను. గతంలో చేసిన స్టోరీలు రిపీట్ కాకుండా చూసుకుంటాను. ఈ సినిమాలో టబు ఓ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఆమె గొప్ప నటి. టాలెంటెడ్ కోస్టార్. గతంలో ఎప్పుడూ ఆమెతో కలిసి స్క్రీన్ పంచుకోలేదు. ఈ సినిమాలో ఆమెతో కలిసి నటించడం ఆనందంగా ఉంది. విజయ్ సేతుపతి: నేను ఇప్పటివరకూ చేసిన చిత్రాల్లో 'మహారాజ' నాకు ప్రత్యేకమైనది. అందులోని పాత్ర కష్టమైనది. పిల్లలపై జరుగుతోన్న అఘాయిత్యాలకు సంబంధించిన కొన్ని సన్నివేశాలు ఉన్నాయి. వాటిలో నటించేటప్పుడు వణికిపోయాను. 'సూపర్ డీలక్స్, 'ఉప్పెన'లోని పాత్రలు కూడా కష్టమైనవే. కానీ 'మహారాజ' నా హృదయాన్ని హత్తుకుంది. ఎందుకంటే నేను నిజజీవితంలోనూ ఒక కుమార్తెకు తండ్రినే కదా. నేను బలమైన సందేశం ఉన్న సినిమాలు ఎంచుకుంటాను. అదే నా బలం. పూర్తిగా వినోదాత్మక చిత్రాలలో నటించకూడదని కాదు.. వినోదంతో పాటు సందేశం కూడా ఉండాలి. పూరి సినిమాతో పాటు– మరో రెండు తమిళ ప్రాజెక్టులు చేస్తున్నాను. మిస్కిన్ దర్శకత్వంలో 'ట్రైన్' చిత్రంలో నటిస్తున్నాను. ఇది యాక్షన్ చిత్రం. దీనితో పాటు మరో మర్డర్ మిస్టరీలో నటిస్తున్నాను.



# బాలీవుడ్ పై కన్నేసిన వంశీ పైడిపల్లి

కొంతకాలంగా వంశీ పైడిపల్లి బాలీవుడ్ ఎంటర్‌పై దృష్టి సారించాడు. అమీర్ ఖాన్ హీరోగా ఓ చిత్రాన్ని నిర్మించే క్రమంలో ఆయనకు స్టోరీ లైన్ చెప్పినట్లు తెలుస్తోంది. ఇప్పటికే తమిళనాడులో విజయ్‌తో ఓ సినిమాచేసిన వంశీ పైడిపల్లి ఇప్పుడు హిందీలోకి అడుగు పెట్టాలని చూస్తున్నారు. దిల్ రాజు ఈ సినిమాకు కూడా నిర్మాతగా వ్యవహరించబోతున్నట్టు–గా చెబుతున్నారు. ఇటీవల ఆయన ప్రొడ్యూస్ చేసిన పాన్ ఇండియా లెవెల్‌లో మరో క్రేజీ ప్రాజెక్టు పట్టాలెక్కేలా కనిపిస్తోంది. బాలీవుడ్ సూపర్‌స్టార్ ఆమిర్ ఖాన్ , టాలీవుడ్ డైరెక్టర్ వంశీ పైడిపల్లితో సినిమా వర్కవుట్ అయ్యేలా ఉందన్న టాక్ వినిపిస్తోంది. టాలీవుడ్ వర్గాల్లో వినిపిస్తున్న న్యూస్ ప్రకారం.. వంశీ చెప్పిన సింగిల్–లైన్ ప్లాట్ ఆమిర్‌ని ఫిదా చేసిందట. దీంతో పూర్తి స్క్రిప్ట్ కోసం ఆమిర్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నాడని తెలుస్తోంది. వంశీ తన రైటర్స్ టీమ్‌తో స్క్రిప్ట్‌ని డెవలప్ చేస్తున్న స్టైల్ ఆమిర్‌కి బాగా నచ్చిందట. స్క్రిప్ట్ రెడీ అయిన వెంటనే మేకర్స్ ఆయనకు చెప్పబోతున్నట్టుగా తెలుస్తోంది. కొంతకాలంగా వంశీ పైడిపల్లితో పాన్ ఇండియా ట్రావెల్ చేస్తున్న దిల్ రాజు నే ఈ సినిమాకు కూడా నిర్మాతగా వ్యవహరించబోతున్నట్టుగా చెబుతున్నారు.





## 'భూ భారతి'పై అవగాహన కల్పించాలి

**వరంగల్ వాయిస్, వరంగల్ :** భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహణ కల్పించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ లో మంగళవారం నిర్వహించిన భూభారతి నూతన రెవెన్యూ చట్టంపై తహసీల్దార్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి.సంధ్యా రాణి పాల్గొని అవగాహన కల్పించారు. భూభారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత తాసిల్దార్లను ఆదేశించారు. ఏప్రిల్ 17నుంచి 30వ తేదీ వరకు ప్రతి మండలంలో భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాల నిర్వహణకు షెడ్యూల్ రూపకల్పనతో పాటు అన్ని ఏర్పాట్లు చేయాలని తహశీల్దార్లను ఆదేశించారు. ప్రతి తహసిల్దార్ కార్యాలయంలో భూ భారతి చట్టం హెల్ప్ లైన్ నంబర్ 04029313999 ఏర్పాటు చేసి చట్టంపై ప్రజలకు సలహాలు, సూచనలు అందచేయాలన్నారు. మండల స్థాయిలో రెవెన్యూ సమస్యలపై సమగ్రమైన నోట్స్ తయారు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. భూ భారతి నూతన చట్టం ప్రకారం మాత్రమే రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు, సక్సేషన్లు, సాదా బైనామ చేయాలని తెలిపారు. ఈ చట్టంపై రెవెన్యూ అధికారులు సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. భూ భారతి చట్టాన్ని జిల్లాలోని ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి ప్రణాళిక సిద్ధం చేయాలని సంబందిత తహసీల్దార్లను ఆదేశించారు. జిల్లాలోని తెలంగాణ సంస్కృతిక సారధి కళాకారులచే విస్తృతంగా ప్రచారం చేయించాలని జిల్లా పౌర సంబంధాల అధికారికి సూచించారు. క్షేత్ర స్థాయిలో ప్రజల నుంచి వచ్చే సమస్యలను పరిగణలోకి తీసుకుని ప్రభుత్వానికి నివేదికలు పంపాల్సి ఉంటుందని తెలిపారు. వేసవి దృష్ట్యా అవగాహన సదస్సుల నిర్వహణలో అన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ విజయలక్ష్మి, ఆర్డీఓలు వరంగల్ సత్యపాల్ రెడ్డి, నర్సంపేట ఉమారాణి, సంబంధిత మండలాల తాసిల్దార్లు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ పాల్గొన్నారు.




## 'పరికిపండ్ల'కు ఉగాది జాతీయ పురస్కారం

**వరంగల్ వాయిస్, వరంగల్ :** గత మూడు దశాబ్దాలుగా విద్య, వైద్యం, సామాజిక సేవా రంగాల్లో రాష్ట్రవ్యాప్త కార్యక్రమాలు నిర్వహిస్తున్న మానుకోటకు చెందిన ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ పరికిపండ్ల అశోక్ కు జాతీయ ఉగాది పురస్కారం లభించింది. మంగళవారం హైదరాబాద్ నార్సింగి ప్రాంతంలోని ఓం కన్వెన్షన్ లో పద్మశాలి బిజినెస్ నెట్వర్క్ (పీబీఎన్) ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో మాజీ రాజ్యసభ సభ్యులు రాపోలు ఆనంద్ భాస్కర్, బీసీ కమిషన్ మాజీ చైర్మన్ బీఎస్ రాములు, నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ మార్త రమేష్ చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి రాపోలు ఆనంద భాస్కర్ మాట్లాడుతూ హోమియోపతి వైద్యంలో కరోనా కష్టకాలంలో తెలంగాణలోని 33 జిల్లాలు, 189 రోజులపాటు బైక్ యాత్ర చేసి, 1,860 మెడికల్ క్యాంపులు నిర్వహించి, సుమారు ఆరు లక్షల మందికి ఉచితంగా కరోనా వ్యాధి నిరోధక హోమియోపతి మందులను పంపిణీ చేయడం గర్వకారణం అన్నారు. బీసీ కమిషన్ మాజీ చైర్మన్ బీఎస్ రాములు మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో దక్షిణ మధ్య రైల్వే జోన్ లో ఎక్స్ ప్రెస్ రైల్లలో సాధారణ బోగీలు ఒకటే ఉండటాన్ని గ్రహించి, స్పందించి దేశవ్యాప్త ప్రధానమంత్రికి కోటి ఉత్తరాల కార్యక్రమాన్ని రెండు సంవత్సరాల పాటు నిర్వహించి, ఎనిమిది రాష్ట్రాలు ప్రత్యక్షంగా తిరిగి, సుమారు 45 లక్షల ఉత్తరాలను ప్రధానమంత్రికి చేరవేయడంలో కీలకపాత్ర పోషించి, చివరిగా ఈరోజు ప్రతి ఎక్స్ ప్రెస్ రైలులో నాలుగు సాధారణ బోగీలు సాధించిన ఘనత డాక్టర్ అశోక్ కే దక్కుతుందన్నారు. నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ మార్తా రమేష్ మాట్లాడుతూ డాక్టర్ అశోక్ గత 20 సంవత్సరాలుగా ఆత్మహత్యల నివారణకై రాష్ట్ర వ్యాప్త కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ఇప్పటివరకు 18 మందిని కాపాడటం నిజంగా గర్వించదగ్గ విషయమన్నారు. జాతీయ ఉగాది పురస్కారాన్ని అందుకున్న సందర్భంగా డాక్టర్ అశోక్ కు చిన్న నాటి మిత్రులు, కుల బాంధవులు, బీసీ సంఘాల నాయకులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.



# డబుల్ బెడ్రూం ఇచ్చేవరకు దీక్ష ఆగదు

- ప్రకటించిన జర్నలిస్టులు
- రెండో రోజుకు చేరిన నిరాహార దీక్ష
- సంఘీభావం ప్రకటిస్తున్న నేతలు







**వరంగల్ వాయిస్, వరంగల్ :** జర్నలిస్టుల కోసమే నిర్మించి నిర్లక్ష్యంగా వదిలి వేసిన దేశాయిపేట లక్ష్మి టౌన్ షిప్ లోని డబుల్ బెడ్రూంలను తక్షణమే అర్హులైన పాత్రికేయులకు కేటాయించాలని కోరుతూ చేపట్టిన నిరాహార దీక్ష మంగళవారం రెండో రోజుకు చేరుకుంది. జర్నలిస్టుల దీక్షలకు ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, రాజకీయ నాయకులు తమ సంఘీభావం ప్రకటిస్తున్నారు. వరంగల్ వాయిస్ పత్రిక ప్రతినిధిగా ఎడిషన్ ఇంచార్జి సామల సూర్యప్రకాశ్ హాజరై దీక్షల్లో కొద్ది సేపు కూర్చున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాత్రికేయుల నిరాహార దీక్షకు వరంగల్ వాయిస్ ఎడిటర్ గడ్డం కేశవమూర్తి తరుపున పూర్తి సహకారం ఉంటుందన్నారు. బీజేపీ రాష్ట్ర నాయకుడు ఎర్రబెల్లి ప్రదీప్ రావు హాజరై కేంద్ర ప్రభుత్వం నిధులతో నిర్మించిన వీటిని వెంటనే జర్నలిస్టులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు డాక్టర్ హరి రమాదేవి హాజరై తమ సంఘీభావం ప్రకటించారు. పీడీఎస్ యూ జిల్లా కార్యదర్శి రాచకొండ రంజిత్ కుమార్ దీక్షా శిబిరాన్ని సందర్శించి జర్నలిస్టుల ఉద్యమానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి రాజనాల శ్రీహరి మాట్లాడుతూ పాత్రికేయులకు డబుల్ బెడ్ రూంలు వచ్చే వరకు అండగా ఉంటానంటూ హామీ ఇచ్చారు. ఉదయమే పలువురు జర్నలిస్టులు భద్రకాళి దేవాలయంలో పూజలు నిర్వహించి అమ్మవారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వీకేర్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు హరి రమేష్ బాబు, అడ్వకేట్ డాక్టర్ ఎడ్ల ప్రభాకర్, జక్కుల రాజ్ కుమార్, రాజగిరి మహేష్, పీడీఎస్ యూ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు వంశీ, జిల్లా కమిటీ సభ్యులు ముషారఫ్, జిల్లా నాయకులు ఠాగూర్, సాయి, తదితరులు పాల్గొన్నారు.




EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com